చట్టాలపై మహిళలకు అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మహిళల రక్షణకు ఏర్పాటు చేసిన చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని రిసోర్స్ పర్సన్స్ బివి.ప్రసన్న, ఎబి.సంజీవ్ అన్నారు. ఆలమూరు మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయం నందు గురువారం మహిళా న్యాయవిజ్ఞాన సదస్సు, జాతీయ మహిళా కమిషన్, జాతీయ న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ మహిళల రక్షణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రక్షణ చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయవిజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ విజయ రేఖ, ఎఎస్ఐ రమణారెడ్డి, ఎపిఎం ధనరాజు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'మండలి'కి సమాయత్తం

- ఓటర్ల నమోదులో యంత్రాంగం
- 15 వరకూ కొత్త ఓటు నమోదుకు అవకాశం
- నవంబర్ 6న తుది ఓటర్ల జాబితా

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి



ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది. ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఖాళీ ఏర్పడింది. ఈ స్థానానికి మళ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు చేపట్టింది. ఓటర్ల నమోదు ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. కాకినాడ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలతో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో 116 మండలాల పరిధిలో అర్హులైన ఉపాధ్యాయుల ఓటు నమోదుకు జూలై 29 నుంచి ఫారం-19 ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. గత నెల 3తో దరఖాస్తుల గడువు ముగిసినట్లు అధికారులు తెలిపారు. వచ్చిన దరఖాస్తుల జాబితాలను గత నెల 24న పోలింగ్ కేంద్రాలైన తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల్లో ప్రదర్శించారు. గత నెలలో గడువు ముగిసేటప్పటికి నియోజకవర్గ పరిధిలో ఉపాధ్యాయుల నుంచి 14,388 దరఖాస్తులు రాగా అందులో 13,677 దరఖాస్తులను అంగీకరించగా 79 దరఖాస్తులను తిరస్కరించారు.

15 వరకూ కొత్తగా ఓట్ల నమోదు

గడువులోగా దరఖాస్తు చేసినా పేరు లేకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకునే అవకాశం ఇచ్చారు. ఈనెల 15 వరకూ మరోసారి అవకాశం ఉంది. క్లెయిమ్‌లు, అభ్యంతరాలను గతనెల 24 నుంచి మొదలైంది. ఈనెల 30 వరకూ పరిష్కరిస్తారు. అలాగే సప్లిమెంట్‌లను తయారు చేసి ముద్రిస్తారు. నవంబర్ 6న తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. అనంతరం ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. ఉపాధ్యాయుడిగా మూడేళ్లపాటు సేవలందించిన వారికే ఓటరుగా అర్హత ఉంటుంది. జిల్లా బయటి నుంచి వచ్చి ఉద్యోగం చేసే వారికి ఓటు పొందే అవకాశం లేదు. జిల్లాలో నివాసం ఉండే ఉపాధ్యాయులకే ఓటు వేసే ఛాన్స్ ఉంటుందని ఎన్నికల సంఘం నిబంధనలు రూపొందించింది.

ఆసక్తిగా మారిన ఉప ఎన్నిక

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉప ఎన్నిక ఆసక్తిగా మారనుంది. ఎక్కువమంది టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ఈసారి కూడా పోటీ ఎలా ఉంటుందోనన్న చర్చ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జోరుగా సాగుతోంది. ఇప్పటికే 4 దఫాలు ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. 2007 నుంచి 2009 వరకూ శేషారెడ్డి, రెండవసారి 2010 నుంచి 2015 వరకూ చైతన్యరాజు మూడవసారి రాము సూర్యారావు, నాలుగోసారి 2021 మార్చి 17న జరిగిన ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎంఎల్‌సిగా షేక్ సాబ్జీ విజయం సాధించారు. ఆయన 2023 డిసెంబర్ 15న రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ నియోజకవర్గంలో మొత్తం 17,467 మంది ఓటర్లు ఉండగా,16,054 ఓట్లు పోలవ్వగా 11 మంది స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ పడ్డారు. షేక్ సాబ్జీకి 7,987 ఓట్లు రాగా, వైసిపితో పాటు పిఆర్‌టియు, ఇతర ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో బరిలోకి దిగిన సమీప ప్రత్యర్థి గంధం నారాయణరావుకు 6,453 ఓట్లు పోలయ్యాయి. దీనితో షేక్ సాబ్జీ 1,534 ఓట్ల మెజారిటీతో మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో టిడిపి మద్దతు తెలిపిన చెరుకూరి సుభాష్ చంద్రబోసు 106 ఓట్లు, బిజెపి మద్దతుతో పోటీ చేసిన ఇళ్ల సత్యనారాయణకు 300 ఓట్లు పడ్డాయి. పిడిఎఫ్ తరుపున ఎంఎల్‌సిలుగా పని చేసిన రాము సూర్యారావు, సాబ్జీ పనితీరుపై ఉపాధ్యాయ వర్గాల్లో పూర్తి సంతృప్తి వ్యక్తమవుతోంది. దీంతో మరోసారి పిడిఎఫ్, యుటిఎఫ్ కలిసి తమ అభ్యర్థిని రంగంలోకి దింపే అవకాశం ఉంది. అతి త్వరలోనే అభ్యర్థిని ప్రకటించనున్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా పిడిఎఫ్ విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంఎల్‌సి ఐవి

'విశాఖ ఉక్కు' ప్రయివేటీకరణ ఆపాలి

- ప్రజా, విద్యార్థి, కౌలు, రైతు, వ్యవసాయ కార్మిక, ఐద్వా తదితర సంఘాల డిమాండ్

ప్రజాశక్తి-అమలాపురం

విశాఖ ఉక్కు పరిశ్రమని ప్రయివేటీకరణను ఆపాలని, సొంత గనులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కార్మిక, ప్రజా, విద్యార్థి, రైతు, కౌలు రైతు సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిరసన దీక్ష నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి), ఎఐటియుసి ఉమ్మడి జిల్లా పూర్వ అధ్యక్షులు కె.సత్తిబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరావు ఐఎన్‌టియుసి నాయకురాలు అయితా బత్తుల సుభాషిణిమాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్‌ను 32 మంది ప్రాణత్యాగాలతో, 67 మంది ఎంపీల రాజీనామాలతో, 30 గ్రామాల రైతుల 32వేల ఎకరాల భూముల త్యాగంతో సాధించుకున్నామని గుర్తు చేశారు. ప్రభుత్వ రంగం పరిశ్రమల్లో ఉత్పాదకత ఉండదని, సామర్థ్యం మేరకు ఉద్యోగులు పనిచేయరని ప్రచారం చేస్తున్న కార్పొరేట్, భూర్జువా మేధావులు విశాఖ ఉక్కు పరిశ్రమలో తయారయ్యే నాణ్యమైన ఉక్కును ప్రయివేటు ఉక్కు సంస్థలు ప్రజలకు ఎందుకు అందించలేకపోతున్నాయో సమాధానం చెప్పాలన్నారు. సొంత గనులు లేకపోయినా ముడిసరుకు అవసరం మేరకు అందించిన సంవత్సరంలో 120 శాతం సామర్థ్యంతో పనిచేయటం కనిపించలేదా అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ ప్రభుత్వంపై విరుచుకుపడిన పవన్ కళ్యాణ్, చంద్రబాబు ఇప్పుడు ఉక్కు పరిశ్రమలోని 4వేల మంది కాంట్రాక్టు కార్మికులను తొలగిస్తుంటే ఎందుకు మాట్లాడటంలేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలుచేయలేకపోతే ప్రజలు ఉద్యమాలతో బుద్ధి చెప్తారని హెచ్చరించారు. దీక్ష శిబిరంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి సత్తిరాజు,సిఐటియు జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షులు బాస్కరరావు, కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పీతల రామచంద్రరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాడి శ్రీరాం మూర్తి, పొలమూరి శ్రీనివాసరావు, బీర వెంకట్రావు, బళ్ళ పర్వతాలు, జి.దైవకృప, ఐద్వా కార్యదర్శి టి. నాగ వరలక్ష్మి, అధ్యక్షురాలు అమీద, అంగన్‌వాడీ జిల్లా అధ్యక్షురాలు బి.వెంకటలక్ష్మి, కుడిపూడి వెంకటలక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె.శంకర్, ఎస్ఎఫ్ఐ బాలికల కన్వీనర్ జి.శశి, జిల్లా నాయకులు జె.సంతోష్, జె.నవ్యశ్రీ, ఎఐటియుసి నాయకులు వాసంశెట్టి శ్రీనివాసు, బొమ్మి ఫణీంద్ర, ఊటాల వెంకటేష్, నిమ్మకాయల శ్రీనివాసరావు తదితరులు దీక్షా శిబిరంలో కూర్చున్నారు. దీక్షా శిబిరంలో వారికి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె.శంకర్, ఎస్ ఎఫ్ ఐ మాజీ నాయకులు వి.దొరబాబు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

సమస్యలు పరిష్కరించాలని ఆశాల వినతి

ప్రజాశక్తి-అమలాపురం

ఆశా వర్కర్లకు వివిధ పిహెచ్‌సిల్లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి (డిఎంహెచ్‌ఒ) ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సమస్యలపై సుమారు మూడు గంటల పాటు సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కె.కృష్ణవేణి, అధ్యక్షురాలు ఎస్తేర్ రాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాషిని, జిల్లా కోశాధికారి సీత తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక సమస్యలు పరిష్కరించాలని, ఆశ వర్కర్లు పని భారం తగ్గించాలని, పై ఉద్యోగుల బెదిరింపులు ఆపాలని, నాణ్యత కలిగిన స్మార్ట్ ఫోన్లు అందజేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎంహెచ్‌ఒకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మీదేవి, ఉమామహేశ్వరి, ఈశ్వరి దేవి, సీతారత్నం, శ్యామల కుమారి, మంగాదేవి, రాణి, నాగమణి, భువనేశ్వరి, బేబీ తదితరులు పాల్గొన్నారు.

డిఎంహెచ్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న ఆశ వర్కర్లు, యూనియన్ నాయకులు

ఫుట్‌బాల్ పోటీల్లో విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మెర్లపాలెం జెడ్‌ప హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న చింతల అనూష ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వినుకొండలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-17 బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి తూర్పుగోదావరి టీం తరపున పాల్గొని ప్రతిభ చాటిందని పాఠశాల హెచ్‌ఎం సిహెచ్.శ్రీహరి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.శ్రీకాంత్ గురువారం తెలిపారు. విద్యార్థిని అనూషాకు గ్రామ సర్పంచ్ మెర్ల రామచంద్ర మూర్తి, పాఠశాల ఛైర్మన్ పువ్వల లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

విద్యార్థిని అనూషాను అభినందిస్తున్న హెచ్‌ఎం

నేడు న్యాయ అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-అమలాపురం

స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శుక్రవారం ఎపి న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు బ్లాక్ స్థాయిలో(ఎన్‌సిడబ్ల్యు) విధాన్ సే సమాధాన్ పేరిట మహిళలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవాధికార కమిటీ ఛైర్మన్, రెండవ అదన పు జిల్లా న్యాయమూర్తి వి.నరేష్ గురువారం ప్రక టనలో పేర్కొన్నారు. ఈ సదస్సులో మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తిచేశారు.

అంతర్జాతీయ సదస్సుకు 'యర్రంశెట్టి'కి ఆహ్వానం

ప్రజాశక్తి- మామిడికుదురు



యర్రంశెట్టి సత్యప్రసాద్

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ లోని అబుదబిలో నవంబర్ 3 నుంచి 8 వరకూ జరగబోయే నానో స్ట్రక్చర్డ్ మెటీరియల్స్-నానో 2024 అంతర్జాతీయ 17వ సదస్సుకు మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాల ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్ యర్రంశెట్టికి ఆహ్వానం అందింది. ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ దేశంలోని ప్రఖ్యాత ఖలీఫా సైన్స్, సాంకేతిక విశ్వవిద్యాలయం, నానో స్ట్రక్చర్డ్ మెటీరియల్స్ అంతర్జాతీయ కమిటీ (ఐసిఎన్ఎమ్) సంయుక్త ఆధ్వర్యంలో జరగబోయే ఈ సదస్సులో ఎనిమిది మంది కీ-నోట్ స్పీకర్ల సరసన ఆయనకు ఈ నెల 2న రాత్రి అంతర్జాలం ద్వారా కమిటీ జనరల్ ఛైర్మన్ డాక్టర్ డానియేల్ చోయ్ నుంచి పిలుపు వచ్చినట్లు చెప్పారు. నానో పదార్థాల శక్తి, ఫొటోన్, ఎలక్ట్రానిక్ అప్లికేషన్స్ పై ప్రసంగించాలని ఆయనకు సూచించినట్లు చెప్పారు. గతంలో తాను ఐఎన్ఎస్‌సి ద్వారా సమర్పించిన 'నానో పదార్థాలు' పరిశోధన పత్రంను విశ్లేషణ చేసిన ఆ కమిటీ సభ్యులు తనకి ఈ అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఎలక్ట్రికల్ అప్లయిన్సెస్, ఎలిమెంట్స్ ఆఫ్ మోడరన్ ఫిజిక్స్, నానో సైన్స్, ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ లాంటి పుస్తకాలను రచించిన అనుభవం ఈ ఎంపికకు దోహదం చేసిందన్నారు. ఆయనను ప్రిన్సిపల్ డివివి.సత్యనారాయణ, మోకా రంగారావు తదితరులు అభినందించారు.

సమిష్టి కృషితో అభివృద్ధి : ఎంపిపి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు సభ్యులంతా సమిష్టిగా కృషి చేయాలని ఎంపిపి దంగేటి వీర అచ్యుత జానకి రాంబాబు కోరారు.ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో పలువురు సభ్యులు ఆయా గ్రామాల్లో ఉన్న సమస్యలను సమావేశంలోని అధికారులు దష్టికి తీసుకువచ్చారు. జెడ్‌పిటిసి సభ్యుడు గెడ్డం సంపదరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో కషి చేయాలన్నారు. ఎంఇఒ సత్తి సత్య కృష్ణ మాట్లాడుతూ గొల్లవిల్లి, గోకనవిల్లి, రాజుపాలెం ఎంపిపి పాఠశాలలు శిథిల స్థితిలో ఉన్నందున కొత్త పాఠశాలల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. వైద్యాధికారి ఎల్.నాగార్జున మాట్లాడుతూ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉపాధి ఎపిఒ వి.రాజామణి మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా గ్రామాల్లో ఉన్న పనులను గుర్తించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు ఎంపిటిసి ల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు ఎంపిటిసిలు దేశంశెట్టి నాగరత్న కుమారి, చిక్కం త్రినాధ, వంగా గిరిజ కుమారి, తాళ్ల లక్ష్మీ నరసాయమ్మ, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు సర్పంచ్ లు కుంచే బుల్లియ్య,జిన్నూరి వెంకటేశ్వరరావుఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఉప్పలగుప్తం ఎంపిపి

సమస్యలు పరిష్కరించాలి

మామిడికుదురు: మండలంలో సమస్యలను పరిష్కరించాలని పలు గ్రామాల సర్పంచ్‌లు మండల పరిషత్ సమావేశంలో కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కుసుమ వనజ కుమారి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. డ్రెయిన్లలో ఆక్రమణలు తొలగించాలని, తాగు నీటి సమస్య పరిష్కరించాలని, పాశర్లపూడి శివారు, లూటుకుర్రు శివారు, గోగనమఠం ప్రాంతాలకు సక్రమముగా సాగునీందటం లేదని ఆయా ప్రాంతాల కాలువలు ఆధునికీకరించాలని ఆయా గ్రామాల సర్పంచులు వివరించారు. మండల పరిధిలో పాశర్లపూడి, పాశర్లపూడిలంక తదితర గ్రామాలలో అనధికార లేఔవుట్లకు పంచాయతీ అనుమతి లేకుండా విద్యుత్ కనెక్షన్ల మంజూరు చేస్తున్న తీరుపై ఆయా గ్రామాల సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో వైస్ ఎంపిపి భూపతి రాజు లక్ష్మి, డిటి శరణ్య మండల పరిషత్ పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మామిడికుదురు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

సమగ్ర శిక్షలో పని చేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జెఎసి డిమాండ్ చేసింది. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక కాశి వారి తూము సెంటర్ లో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జెఎసి అధ్వర్యంలో గురువారం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు.అనంతరం జాతీయ రహదారి 216 పై ర్యాలీగా జిల్లా విద్యాశాఖ కార్యాలయం వరకు వెళ్లి కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ వెంకన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వం మారిన న్యాయం జరగలేదని, గత రెండు నెలలుగా వేతనాలు లేక తమ కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మా జీతాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి మధుసూదన్ రావుకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చట్ట సవరణపై న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-రామచంద్రపురం

న్యాయవాదుల చట్ట సవరణ వ్యతిరేకంగా రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం న్యాయవాదులు నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నినాదాలు చేశారు. ఈ చట్ట సవరణ న్యాయవాదుల హక్కులను కాలరాసే విధంగా ఉందన్నారు. దీనివల్ల బార్ కౌన్సిళ్ళ అస్తిత్వాన్ని, స్వయం ప్రతిపత్తిని, ఉనికిని దెబ్బతీసే విధంగా ఉందని న్యాయవాదులు విమర్శించారు. బార్ కౌన్సిళ్ళ అస్తిత్వాన్ని దెబ్బతిసే విధంగా న్యాయ వాద వత్తితో సంబంధం లేని వ్యక్తులను మండళ్లలో చేర్చి వాటి వ్యవహారాల్లో తల దూర్చే విధంగా ఈ సవరణ ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కమిటీలో వృత్తితో సంబంధం లేని వ్యక్తులను చేర్చే విధంగా ఈ సవరణ చట్టం ఉందన్నారు. ఈ చట్టసవరణలతో న్యాయవాది వృత్తి కార్పొరేటీకరణకు దారితీస్తుందని వాపోయారు. వెంటనే చట్టాన్ని అమలు చేయకుండా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వాడ్రేవు సాయి ప్రసాద్ , ఉపాధ్యక్షుడు పలివెల సత్య నారాయణ, పిల్లా పథ్వి, టి. చలపతి, లకాని కమల కుమారి, కెవివి.సత్యనారాయణ, కె.లోవరాజు, గాలింకి చిట్టిబాబు, దొమ్మలపాటి సత్య నారాయణ, వై.దుర్గాప్రసాద్, ఎస్.హరి కృష్ణ, వినకోటి చంద్రరావు, నేలపాటి వీర భద్రరావు, చోడే జాన్ రత్నం, మండ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాడపల్లి వెంకన్న హుండీల ఆదాయం రూ.కోటి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీల ఆదాయాన్ని గురువారం ఆలయ ముఖ మండపంలో దేవాదాయ శాఖ తనిఖీదారు టివిఎస్.ప్రసాద్ పర్యవేక్షణలో 35 రోజులుగాను లెక్కించారు. ఈ లెక్కింపులో రూ.1కోటి 8లక్షల 89వేల635తో పాటు 19 గ్రాముల బంగారం 735 గ్రాముల వెండితోపాటు పలు దేశాల విదేశీ కరెన్సీ సమకూరయని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్ల చక్రధర్ రావు తెలిపారు. అలాగే క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి వారి హుండీ ఆదాయం రూ.2,36,510 వచ్చాయని ఆయన తెలిపారు. హుండీల లెక్కింపులో రాజోలు గ్రూపు దేవాలయాల కార్య నిర్వహణ అధికారి ప్రసాద్ రాజు, ముదునూరి వెంకటరాజు, లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాథం, వాడపల్లి సర్పంచ్ పోచిరాజు బాబూరావు, వాడపల్లి ఆలయ కమిటీ మాజీ ఛైర్మన్ కరుటూరి నరసింహా రావు, దేవస్థానము సిబ్బంది పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

స్థానిక సాలిపేట పెద్దకాలువ వద్ద ఉన్న విజయ దుర్గ అమ్మవారికి దాత గురువారం వెండి కిరీటం బహూకరించారు. గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్య, కుమారుడు, కోడలు కొప్పిశెట్టి లక్ష్మణ కిషోర్, బిందు రాజ్యలక్ష్మి దంపతులు సుమారు కేజీ వెండి బరువు గల రూ. 80 వేలు విలువగల వెండి కిరీటాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.



వెండి కిరీటం అందజేస్తున్న దాత

ఘనంగా దసరా ఉత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో ఆలయాల్లో దసరా ఉత్సవాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి.

రామచంద్రపురం : ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో శ్రీ మాణిక్యాంబ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అర్చకులు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆయన వెంట వంశపారంపర్య ధర్మకర్తలు వాడ్రేవు సుందర రత్నాకర రావు , ఆలయ ఈవో దుర్గ భవాని, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కె.గంగవరం మండలంలోని కొండూరు గ్రామంలో జరిగిన దసరా ఉత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి సుభాష్ పాల్గొన్నారు. **మామిడికుదురు :** పెదపట్నంలంక, మామిడికుదురు, పాశర్లపూడిబాడవ, నగరం, అప్పనపల్లి, పెదపట్నం గ్రామాలో కనకదుర్గమ్మ వారి ఆలయాల్లో గురువారం దసరా ఉత్సవాలు ప్రారంభించారు. **కపిలేశ్వరపురం :** పలు గ్రామాలలో దసరా ఉత్సవాలు ప్రారంభించారు.

'శ్రీనివాస' ఇంజినీరింగ్ కళాశాలకు జాతీయ స్థాయిలో 41వ ర్యాంక్

ప్రజాశక్తి-కాట్రేనికోన

చెయ్యేరు శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల్లో ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఎఐసిటియు) ఫౌండేషన్ మరియు ఎడ్యు స్కిల్స్ విద్యార్థుల కోసం వర్చువల్ ఇంటర్న్ షిప్ నిర్వహించాయి. కార్యక్రమంలో శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజినీరింగ్ కళాశాల జాతీయ స్థాయిలో 41వ ర్యాంక్ సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఢిల్లీ లో జరిగిన సమావేశంలో ప్రశంసపత్రం ప్రదానం చేశారన్నారు. ఈ సందర్భంగా కళాశాల్లో జరిగిన అభినందన సభలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ శ్రీనివాస ఇంజనీరింగ్ కళాశాల జాతీయ స్థాయిలో 41 వ ర్యాంకు సాధించడం గర్వకారణమని, ఈ కషిలో భాగ స్వాములైన విద్యార్థులు అభినందనీయులని కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల తరపు ప్రశంశాపత్రము అందుకొన్న ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసకుమారును కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డి విఎన్ఎస్.వర్మ సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు సందీప్ లు, కళాశాల విద్యాశాఖాధి కారిణి డా. ఎస్. జయలక్ష్మి, వివిధ విభాగాధిపతులు అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలకు అభినందన

ప్రజాశక్తి-యంత్రాంగం

అమలాపురంలో ఈ నెల 2న జరిగిన కార్యక్రమంలో జిల్లాలో పలువురు సర్పంచ్‌లకు , కార్యదర్శులకు స్వచ్ఛతాహి సేవ పురస్కారాలను అందజేశారు. పురస్కార గ్రహీతలకు గురువారం పలువురు అభినందనలు తెలిపారు.

ఆలమూరు: అమలాపురం కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ పంచాయతీ రాజ్ ఆఫీసర్ రాంబాబు, ఇతర జిల్లాస్థాయి అధికారుల ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ భారత్ మిషన్, స్వచ్ఛ భారత్ దివాస్ కార్యక్రమంలో మండలానికి సంబంధించి జిల్లా స్థాయిలో అమలాపురం ఎంపీ హరీష్, ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు చేతుల మీదుగా సంధిపూడి సర్పంచ్ తోట భవాని, పెదపళ్ళ పంచాయతీ కార్యదర్శి వి.వేణు, పెదపళ్ళ పారిశుధ్య కార్మికుడు సిహెచ్.లాజర్ స్వచ్ఛతాహి సేవ పురస్కారాలు అందుకున్నారు మండల పరిధిలో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు గురువారం అభినందనలు తెలియజేశారు. **కాట్రేనికోన:** గెద్దనపల్ల సర్పంచ్ దంతులూరి సీతారామకృష్ణంరాజు కు ఉత్తమ సర్పంచ్ అవార్డు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ వాటి పరిష్కారం కోసం ఈయన కృషి చేస్తుంటారు. ఉత్తమ సర్పంచ్‌గా ఎంపిక కావడం పట్ల అమలాపురం ఎంపీ గంటి హరీష్, ముమ్మిడివరం ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజులు గురువారం ఈయనను ఘనంగా సత్కరించి అభినందించారు.

పురస్కారాలు స్వీకరిస్తున్న సంధిపూడి గ్రామ సర్పంచ్ భవాని, పెదపళ్ల గ్రామ కార్యదర్శి వేణు

గెద్దెనపల్లి సర్పంచ్‌నుసన్మానిస్తున్న ఎంపీ హరీష్

కార్టూ'నిజం'



నేరాలు ఘోరాలు

పింఛను అపహరించిన వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - పిఠాపురం

వృద్ధురాలిని బెదిరించి పింఛన్ సొమ్మును అపహరించిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్టు సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్టేషన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈనెల 1వ తేదీన జగ్గయ్య చెరువు 11వ సచివాలయంలో జి.అనంతలక్ష్మికి వితంతువు పింఛన్ సొమ్ము తీసుకుని ఇంటికి వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఇంటి వద్ద దింపుతానని మోటార్ సైకిల్ ఎక్కించుకున్నాడని. ఎంపిడిఒ కార్యాలయం వెనుక వీధిలోకి తీసుకుని వెళ్లి ఆ వృద్ధురాలిని బెదిరించి ఆమె వద్ద ఉన్న పింఛన్ సొమ్ము రూ.4 వేలను ఎత్తుకు పోయాడని, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్టు తెలిపారు. ఈ చోరీకి పాల్పడిన వ్యక్తి పి.తిమ్మాపురం గ్రామానికి చెందిన జి.పవన్‌గా గుర్తించి గురువారం అరెస్టు చేసినట్టు చెప్పారు. సమావేశంలో పట్టణ ఎస్ఐ మణికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు చక్రం తగిలి గాయాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జార్జిపేట పంచాయతీ నీలాద్రిపేట వద్ద అమలాపురం నుంచి విశాఖ వెళ్తున్న ఆర్‌టిసి బస్సు వెనుక చక్రం ఊడిపోవడంతో ఒక వ్యక్తి గాయాల పాలయ్యాడు. స్థానికుల సమాచారం మేరకు. జార్జిపేటకు చెందిన ముర్రే గాంధీ సైకిల్‌పై బట్టల వ్యాపారం చేసుకుంటూ వెళ్తున్న క్రమంలో బస్సు చక్రం ఊడిపోయి అతనికి తగిలింది. దీంతో అతనికి గాయాలయ్యాయి. దీంతో ఆ వ్యక్తిని కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు. చక్రం ఊడిన తర్వాత సుమారు 100 మీటర్ల మేర బస్సు ప్రయాణించింది. ముందు చక్రం ఊడి ఉంటే పెను ప్రమాదమే జరిగి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు.

600 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - జగ్గంపేట

మండలంలోని నరేంద్రపట్నం గ్రామ శివారున నిర్వహిస్తున్న సారా బట్టీపై పోలీసులు గురువారం దాడి చేశారు. ఈ దాడిలో సారా తయారీకి సిద్ధ: చేసిన సుమారు 600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. సారా తయారీ చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని నుంచి 10 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రఘునాథరావు తెలిపారు. అతనిపై కేసు నమోదు చేసి పెద్దాపురం కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్ఐ వెల్లడించారు.

అక్రమంగా తరలిస్తున్న డీజిల్ సీజ్

ప్రజాశక్తి - తాళ్లరేవు

యానాం నుంచి నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న 2,400 లీటర్ల డీజిల్‌తోపాటు, వాహనాన్ని కోరింగ పోలీసులు గురువారం సీజ్ చేశారు. ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాలివి.. యానాం-మెట్టకుర్రులోని నయారా పెట్రోల్ బంక్ నుంచి డీజిల్‌ను ఒక వాహనంలో తరలిస్తుండగా దాడి చేసి ఆ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా డీజిల్‌ను తరలిస్తున్న డ్రైవర్ అడ్లబోయిన సాయిదుర్గ, వ్యాను యజమాని జగ్గంపేటకు చెందిన కర్రి శ్రీనివాస్‌రెడ్డిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

చైన్ స్నాచింగ్ ముఠా కలకలం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోనలో గురువారం చైను స్నాచింగ్ ముఠా కలకలం సృష్టించింది. మోటారు సైకిల్ పై వెళుతున్న ఒక మహిళ మెడలో చేను లాగి వెళ్తుండగా స్థానికులు వెంబడించి పోలీసులకు సమాచారం అందించారు. కాట్రేనికోన ఎస్ఐ అవినాష్ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇద్దరు యువకులను అదుపులోకితీసుకుని విచారణ చేపట్టినట్లు సమాచారం.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - అంబాజీపేట

పలు ప్రాంతాల ఆలయాలలో దొంగతనాలకు పాల్పడిన వ్యక్తిని అంబాజీపేట పోలీసులు గురువారం అరెస్ట్ చేసినట్లు పి.గన్నవరం సిఐ ఆర్. భీమరాజు తెలిపారు. అంబాజీపేట స్టేషన్‌లో సీఐ తెలిపిన వివరాలి ఇవి.. ప్రకారం నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశాలలో ఆలయాలను ఎంపిక చేసుకుని అమలాపురానికి చెందిన గంగాధరరావు చోరీలు చేశాడన్నారు. మొసలపల్లి, కాట్రేనికోన మండలంలో అలాగే తణుకు పట్టణం ఆలయాల్లో గంగాధరరావు దొంగతనానికి పాల్పడినట్లు గుర్తించి అంబాజీపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారన్నారు. అతనిపై గతంలో విజయవాడలో పలు నేరాలకు పాల్పడినట్లు కేసులు ఉన్నాయన్నారు. కొత్తపేట డిఎస్‌పి గోవిందరావు ఆధ్వర్యంలో ఈ కేసును ఛేదించి అతనిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించామన్నారు. ఎస్ఐ కె.చిరంజీవి, ఏఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-కాట్రేనికోన

ఎటువంటి అనుమతులు లేకుండా యానాం మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ అవినాష్ గురువారం తెలిపారు. పోలీసులకు తెలిసిన సమాచారం మేరకు బలుసుతిప్ప శివారు కొత్తపాలెం గ్రామంలో మల్లాడి వెంకటేశ్వర్లు యానం మద్యం అమ్ముతుండగా అతని అదుపులో తీసుకున్నారుర. అతని వద్ద నుండి 750 ఎంఎల్ బాటిల్స్ 10, నాకౌట్ బీర్లు 10 సీసాలు ౖ స్వాధీనం చేసుకున్నారు. నిందితున్ని కోర్టులో హాజరు పరసగా ముమ్మిడివరం మేజిస్ట్రేట్ 15 రోజులు రిమాండ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

ప్రజాశక్తి -దేవరపల్లి

చిన్నాయగూడెంలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం చిన్నాయగూడెం గ్రామానికి చెందిన ఆలపాటి కుమారి ఇంట్లో గత రాత్రి చోరీ జరిగినట్లు తెలిపారు. పది రోజుల క్రితం డయాలసిస్ నిమిత్తం హైదరాబాద్ వెళ్లారని తిరిగి గురువారం ఉదయం ఇంటికి వచ్చి చూసుకోగా ఇంట్లో 20 గ్రాముల బంగారం చోరీకి గురైనట్లు గుర్తించారన్నారు.

కోడిపందేలపై దాడి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

వానపల్లిపాలెంలో జరుగుతున్న కోడి పందేలు పై గురువారం ఎస్ఐ సిహెచ్.రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. రూ.2350 నగదు రెండు కోడి పుంజులు స్వాధీనం చేసుకుని ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు.దీనిపై కేసు నమోదు చేసి జరుగుతున్నట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు.

ఆదరించే వారు లేక ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆధునిక కాలంలో బంధాలు బరువై, ఆదరణ కరువై, నిరుపేదలు, ఒంటరి వారు బతకడం కష్టతరంగా మారుతోంది. జీవిత చరమాంకంలో ఒంటరి జీవుల ఆలనా పాలనా చూసేవారు లేకపోవడంతో చివరికి చావుకు దగ్గర కావాలని కోరుకుంటూ మలి వయసులో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం జగన్నాథపురానికి చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు తుమ్మిడి నాగరత్నం అనారోగ్యం ఒకవైపు, అయిన వారు చూడకపోవడంతో గురువారం ఉదయం స్థానిక పుష్కర రేవులో ఆత్మహత్యా యత్నం చేసింది. అక్కడ వేసుకుని స్థానికులు ఆమెను నిలువరించి మూడో పట్టణ పోలీసులకు దృష్టికి తీసుకువెళ్లారు ఆమెను రక్షించారు. తన భర్త మూడేళ్ల క్రితం చనిపోవడంతో తాను ఒంటరిదాన్ని అయ్యానని తెలిపింది. ముగ్గురు కుమారులు ఒక కుమార్తెతో పెద్ద కుటుంబాన్ని పెంచి పెద్ద చేసి పెళ్లిళ్లు చేసి నేడు సంపాదన లేకపోవడంతో ఒంటరిదయ్యానని ఆమె వాపోయింది. తన భర్త ఉండగా కుమారులు ఇద్దరికీ ఇల్లు కట్టించి ఇచ్చానని తెలిపింది. కుమారులు కోడళ్లు తనను వారి వద్ద ఉండడానికి, భోజనం పెట్టడానికి కూడా ఇష్టపడకపోవడంతో ఇప్పటివరకు తనకు వచ్చిన పెన్షన్‌తోనే కాలక్షేపం చేస్తూ వచ్చానని, వయసు, శరీరం సహకరించక పోవడంతో కుమారుల ఆశ్రయం అడిగినా వారు ససేమిరా అనడంతో వేరే దారి లేక గోదావరిలో ఆత్మహత్య చేసుకుందామని వచ్చినట్టు తెలిపింది. పోలీసులు ఆమెను లాలాచెరువులోని స్వర్ణాంధ్ర వృద్ధాశ్రమంలో నిర్వాహకులు రాంబాబుతో మాట్లాడి చేర్పించారు.

వృద్ధురాలితో స్వర్ణాంధ్ర రాంబాబు

బంధువులు ఎవరైనా వస్తే అప్పగిస్తాం...

స్వర్ణాంధ్ర వద్ధాశ్రమంలో సుమారు 30 మందికి ఆశ్రయం కల్పిస్తున్నామని నిర్వాహకులు రాంబాబు తెలిపారు. ప్రతిరోజూ రెండు పూటలా కలిపి 300 భోజనాలు, అల్పాహార వసతి సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాగరత్నం బంధువులు లేదా ఆమెకు సంబంధించిన వారు ఎవరు వచ్చినా పోలీసుల ద్వారా వారికి నాగరత్నాన్ని తిరిగి అప్పగిస్తామని తెలిపారు.

పలు ప్రాంతాల్లో పొలం పిలుస్తుంది

ప్రజాశక్తి - కోటనందూరు, పెద్దాపురం

మండలంలోని కాకరాపల్లి, కోట నందూరు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి కె.చంద్రశేఖర్ మాట్లా డుతూ వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా బ్యాటరీస్ ప్రేయర్స్ ఇంజిన్స్, తార్పాలిన్స్, చిన్న ట్రాక్టర్లను 50 శాతం రాయితీపై రైతులకు అందిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి పొలాలకు సోకుతున్న తెగులుపై అవగాహన కల్పించారు. పట్టు పరిశ్రమ అధికారి ముసలయ్య మాట్లాడుతూ పట్టు పరిశ్రమలో పట్టుపురుగుల పెంపకం చేపట్టాలని, ఆసక్తి ఉన్న రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.3 లక్షలు నూరు శాతంరాయితీపై అందిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి దార్ల సూర్యచంద్ర, టిడిపి నాయకులు వాసం నాగేశ్వరరావు, మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి శివకుమారి పాల్గొన్నారు. అలాగే పెద్దా పురం మండలం తిరుపతిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. సర్పంచ్ మొయిళ్ళ కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎడిఎ నల్లి.దైవకుమార్ మాట్లాడారు. దోమపోటు నివారణకు ఎకరానికి ఎక్సలాన్ 94 మిల్లీ లీటర్లు, లేదా చేస్, ఓషీన్, ఉలాలా వంటి మందులు పిచికారి చేయాలన్నారు. మండల వ్యవసాయ అధికారి సంజయ్ కుమార్ మాట్లాడుతూ పాడిపంటలు మాసపత్రిక రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని దీనికోసం రైతులు రైతు సేవా కేంద్రాలలో సంప్రదిం చాలన్నారు. వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్ రాకేష్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ పశువులకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాలచర్ల వెంకట కృష్ణమూర్తి, కరెడ్ల బుచ్చిరాజు, కుంచే కృష్ణ,ఏ ఈ ఓ ఎన్ వి వి ప్రసాద్,వ్యవసాయ సహాయకులు రమాదేవి,పితాని దివ్య,కొల్లి ఉదయ్,ఏపీ సి ఎన్ ఎఫ్ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

కోటనందూరులో రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

మానవత్వంతో మెలగాలి

సమావేశంలో మాట్లాడుతున్న నరసింహారావు

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రతి వ్యక్తి మానవత్వంతో మెలగాలని స్పెషల్ పోలీస్ ఫోర్స్ కమాండెంట్ కొండా నరసింహారావు అన్నారు. గురువారం నీలపల్లి గ్రామంలో లహరికృష్ణ మనుజ్యోతి ఆశ్రమం 37వ వార్షికోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పట్ల మానవత్వం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పంపన శ్రీనివాసరావు, దున్నా శ్రీకాంత్, మండల నాయకులు వుంగరాల వెంకటేశ్వరరావు, భాస్కరరాజు, పెద్దిరెడ్డి రవికుమార్, కాశి రవీంద్ర, సాధనాల బాబు, ధూళిపూడి బాబి, గణేష్, శివ, శ్రీను, గుత్తుల వెంకటరమణ పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో స్వచ్ఛతా హి సేవ

పారిశుధ్య సిబ్బందిని సత్కరిస్తున్న రైల్వే అధికారులు

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రైల్వేస్టేషన్లో స్వచ్ఛతాహి కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ ఎం.రమేష్ ఆధ్వర్యంలో గురువారం చేపట్టారు. ముగింపు కార్యక్రమంలో రైల్వే ప్లాట్‌ఫారాల శుభ్రపరచే యంత్రాలు, చెత్తను వేరుపరచే డస్ట్ బిన్‌లు, వాటి నిర్వహణపై సిబ్బందికి అవగాహన కల్పించారు. పరిశుభ్రతపై ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. గత 15 రోజులుగా స్టేషన్‌లో నిర్వహించిన స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో ఉత్తమ సేవలు అందించిన పారిశుధ్య సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు రవికాంత్, గిరి, కల్యాణి, శ్రీధర్, రవికిషోర్, శ్రీనివాస్, సత్యనారాయణ, మోషేడియన్, తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట స్టేషన్ సెంటర్, రైల్వే స్టేషన్‌లలో చోరీలకు అవకాశం లేకుండా రాత్రి సమయాల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిఎస్‌పి శ్రీహరిరాజు అన్నారు. రాత్రి సమయాల్లో గస్తీ విధుల్లో ఉన్న సిబ్బందితో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక రైల్వే స్టేషన్, బస్టాండ్ ఎదురెదురుగా ఉండటంతో ప్రయాణికుల తాకిడి అధికంగా ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని తమకు అనుకూలంగా చోరీలకు పాల్పడే వారు మలుచుకుంటారని చెప్పారు. విజయ దశమి సెలవుల కారణంగా బంధువుల ఇళ్లకు వెళ్లే కుటుంబాల పట్ల అప్రమత్తంగా వ్యవహారించాలన్నారు. రాత్రి గస్తీలో అన్ని ప్రాంతాలు కవర్ అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో సిఐ క్రాంతికుమార్, ఎస్ఐ లు మూర్తి, మౌనిక, గస్తీ సిబ్బంది పాల్గొన్నారు.

సిబ్బందికి సూచనలు ఇస్తున్న డిఎస్‌పి శ్రీహరిరాజు

ఎన్‌హెచ్ విస్తరణపై దృష్టి సారించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

జాతీయ రహదారి 216 అభివద్ధి విస్తరణకు సంబంధించి పాశర్లపూడి మామిడికుదురులలో ఉన్న అభ్యంతరాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారంకలెక్టరేట్లో జాతీయ రహదారి పెండింగు సమస్యలు అభ్యంతరాలపై అధికారులతో సమీక్షించారు. రహదారులు భవనాల శాఖ అధికారులు విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న నిర్మాణాల విలువల గణనను వ్యత్యాసాలు ఉన్నాయేమో అనే కోణంలో మరొకసారి పున్ణపరిశీలించి తాజాగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జాతీయ రహదారులు భూసేకరణ అధికారులు 2016లో పాసైన అవార్డులకు, 2019లో పాసైన అవార్డులకు భూముల నష్టపరిహారం చెల్లింపులో వ్యత్యాసాలను ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితుల కోరిక మేరకు గణించాలని సూచించారు. గెద్దాడ గ్రామంలో రహదారి విస్తరణ పనులకు సంబంధించి బరియల్ గ్రౌండ్ స్థానే వేరే స్థలాన్ని కేటాయించి బరియల్ గ్రౌండ్ నిర్మించాలని ఆదేశించారు. శివకోడు గ్రామంలో జల వనరుల శాఖ లాకు మరియు చాంబర్ రోడ్డు నిర్మాణం మూలంగా దెబ్బతినే అవకాశాలు ఉన్నాయని వీటిని మరొకసారి స్వయంగా పరిశీలించి తగు చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈనెల 5న ఆర్అండ్‌బి కార్యదర్శి సమావేశానికి నివేదికలు సిద్ధపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, ఆర్‌డిఒ కె.మాధవి, ఆర్అండ్‌బి ఎస్ఇ బి.రాము, జల వనరుల శాఖ ఇఇ బి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ సిహెచ్ఎన్‌వి.కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'సిఎం హామీల' పరిష్కారంపై సమీక్ష

స్థానిక కలెక్టరేట్ నందు వివిధ శాఖల అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ టి.నిషాంతి సమావేశం నిర్వహించి ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన అంశాల పరిష్కార స్థితిగతులపై శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సిఎం ఈ ఏడాది ఆగస్టు 23న వానపల్లి గ్రామసభలో స్వీకరించిన హామీలపై పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో చూపాలని వివిధ శాఖల అధికారులను ఆదే శించారు. ఆమె మాట్లాడుతూ హామీలు పరిష్కారంపై తీసుకుంటు న్న చర్యల స్టాండర్డ్ ఆపరే షన్ ప్రొసీజర్ విధానాలు సిఎంఒ కార్యాలయానికి సైన్డ్ కాపీతో సమర్పిస్తూ నకలను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలన్నారు. ప్రతి రోజూ సిఎం కార్యాలయానికి హామీల పరిష్కార స్థితి గతులపై నివేదికను సమర్పించాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి హామీలు 29 వరకు ఉన్నాయని, వీటిలో రూ.10 కోట్ల 30 లక్షలకు సంబంధించి 16 నరేగా పనులు ఉన్నాయన్నా రు. వివిధ శాఖల సమన్వ యంతో హామీలను పరిష్కరిం చాల్సి ఉందన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులను కూడా ప్రాపర్‌గా పరిష్కరిస్తూ రీఓపెన్ కు ఆస్కారం లేకుండా అధికా రులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అసైన్డ్ భూములలో ఉన్న ఇసుకను జిల్లాస్థాయి ఇసుక కమిటీ ద్వారా సరఫరాకై టెండర్లు పిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లాస్థా యి అధికారులు తదిత రులు పాల్గొన్నారు.

కుమార్‌ను పరామర్శించిన ఎంఎల్ఎ

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలానికి చెందిన టిడిపి నాయకులు తూము కుమార్‌ను ఎంఎల్ జ్యోతుల నెహ్రూ గురువారం వారి నివాసంలో పరామర్శించారు. బుధవారం కుమార్ తండ్రి అకాల మరణం చెందడంతో కుమార్‌ను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, కుర్ల చిన్నబాబు, కాళ్ళ వెంకటేష్, గుడాల రాంబాబు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న నెహ్రూ

దుర్గమ్మ ఆలయాన్ని ప్రారంభించిన రామస్వామి

ప్రజాశక్తి - సామర్లకోట

స్థానిక రాజీవ్ గృహకల్ప వద్ద నిర్మించిన దుర్గా మల్లేశ్వరి ఆలయాన్ని జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి గురువారం ప్రారంభించారు. ఆలయ ప్రారంభోత్సవానికి ముందు ఆలయంలో దర్గా మల్లేశ్వరి ప్రతిష్ట పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, జనసేన పట్టణ అధ్యక్షులు సరోజ వాసు, టిడిపి యూత్ అధ్యక్షులు వల్లూరి దొరబాబు పాల్గొన్నారు.

రిబ్బన్ కట్ చేస్తున్న తుమ్మల బాబు

LOSS OF DOCUMENT

I am **INJETI DEVASANAD** D.No. 138, Seventhday Church, Lakkavaram Village, Malkipuram Mandal, Dr. B.R. Ambedkar Konaseem Dt., I took the said Original Document I was Traveled on 25-09-24 from my house to Lakkavaram Center on my Motorcycle for took Xerox Copy of Registered Sale deed Dt. 23-11-2000 documnet numbers is **3669/2000** from Kothapalli Satyavathi, W/o. Ramachandrayya, Narasapuram. I found missing my bag containing original sale deed. If any body found please handover to the above address and will be awarded.

ఒరిజినల్ దస్తావేజు పోయినది

మరుకుర్తి నాగ రవి చంద్రశేఖర్ యాదవ్, S/o. (లేటు) మంగారావు, డో.నెం. 63-1-14/1, సిద్ధార్ధ నగర్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లాలో నివసిస్తున్న నా యొక్క **ఒరిజినల్ దస్తావేజు నెం. 6108/2019, Dt. 13-9-2019, SRO, కడియం** నెంబరు గల ఒరిజినల్ దస్తావేజు **ది. 21-9-2024వ తేదీన** నేను నా ఇంటి నుండి బైకుపై బొమ్మూరు మురళీకొండ వద్ద రెడ్డి గారి ఇంటికి వెళ్ళుచుండగా బొమ్మూరు మార్గం మధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కి తెలియపర్చవలసిందిగా కోరుచున్నాను.

మరుకుర్తి నాగ రవి చంద్రశేఖర్ యాదవ్
డో.నెం. 63-1-14/1, సిద్ధార్థ నగర్
రాజమహేంద్రవరం, సెల్: 9393977111

వివిధ వేషధారణల్లో విద్యార్థినులు

'ఆదిత్య'లో దసరా ఉత్సవాలు

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురం స్థానిక ఆదిత్య స్కూల్ కామనగరువు నందు దసరా ఉత్సవాలు ప్రిన్సిపల్ రామ ప్రసాద్ ప్రిన్సిపాల్ సుధ అద్వర్యం లో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులందరూ వివిధ నత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. కార్యక్రమం లో పాల్గొన విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి , డైరెక్టర్ శతి రెడ్డి, జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ చలపతి రావు, స్కూల్ ప్రిన్సిపల్ రామ ప్రసాద్ వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ సుధ అభినందించారు.

అసైన్డ్ భూములపై నివేదికలు సమర్పించాలి

ప్రజాశక్తి-అమలాపురం

అసైన్డ్ భూములు, భూ తనిఖీ, రిజిస్ట్రేషన్ తదితర నివేదికలను సజావుగా సకాలంలో సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. గురువారం అదనపు భూ పరిపాలన ముఖ్య కమిషనర్ ప్రభాకర రెడ్డి అమరావతి నుంచి 26 జిల్లాల జాయింట్ కలెక్టర్లు, డిఆర్‌ఒలతో అసైన్డ్ భూముల రి వెరిఫికేషన్, రిజిస్ట్రేషన్లు పిరియాడికల్ రిపోర్ట్స్ ప్రతికూల వార్తలపై విచారణ రిజాండర్ విడుదల, నీటి వినియోగదారుల సంఘాల ఆధీనంలో ఉన్న భూములు జిల్లాస్థాయి మానిటరింగ్ ఆడిట్ కమిటీ తనిఖీలు, లోకాయుక్త కేసులు భూముల నిర్వహణకు సంబంధించి రికార్డు ఆఫ్ రైట్స్ ఆడిట్ పేరాలు, సమాచార హక్కు చట్టం అమలు తీరు కోర్టు కేసులు స్థితిగతులు రెవెన్యూ అధికారుల సమావేశాల అజెండా, మినిట్స్ వంటి పలు రెవెన్యూ అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జెసి రెవెన్యూ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ రెవెన్యూ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ మంత్రి అనగాని సత్యప్రసాద్, భూ పరిపాలన ముఖ్య కమిషనర్ వారు సూచనలకు అనుగుణంగా రెవిన్యూ అంశాలపై జాబ్ చార్ట్ కి అనుగుణంగా ప్రత్యేక దృష్టి చారించాలని ఆదేశం చారు.

శిథిలావస్థలో ప్రభుత్వ కళాశాల భవనం

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం శిథిలావస్థలో ఉందని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కో కన్వీనర్ కె.వెంకట్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని కొత్తూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాలను పరిశీలించారు. భవనాలు శిధిల స్థితికి చేరడంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు, కళాశాల యాజమాన్యం బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అయితే ఎఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగా కళాశాల స్థలం ఆక్రమణకు గురికాకుండా ప్రహరీ చుట్టూ అధికారులు సర్వే చేయించారన్నారు. కానీ కొన్నేళ్ల క్రితం ఆక్రమించి నిర్మించిన వాటిని తొలంగించి కళాశాలకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. ఎక్కడ చూసినా తుప్పలతో నిండి పాములు, విష కీటకాదులు కూడా జీవనాన్ని సాగిస్తున్నాయన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కి ఎఐఎస్ఎఫ్ ఇప్పటికే వినతి పత్రాలు ఇచ్చిందన్నారు. ఇప్పటికైనా కళాశాల భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ముందుకు రావాలని లేనిపక్షంలో ఎఐఎస్ఎఫ్ విద్యార్థులతో పోరాటం సాగిస్తుందని హెచ్చరించారు.

రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా 68వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బుద్ధ పార్కు అవరణలో ఆర్‌పిఐ నాయకుడు చికురుమిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని జరిగిన వేడుకల్లో నియోజకవర్గ కన్వీనర్ పంతగడి నరసింహమూర్తి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.ఎం.రుషి బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చికురుమిల్లి చిరంజీవి, రామకష్ణ , వెంకట రమణ, జ్ఞాన ప్రకాష్, అబ్బులు, సురేష్ పాల్గొన్నారు.

5న జనసేనలోకి తాతాజీ

ప్రజాశక్తి-అమలాపురం

అమలాపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కల్వకొలను తాతాజీ ఈ నెల 5న మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరుతున్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ లో వున్న తాతాజీ ఆ పార్టీకి ఈ నెల 2న రాజీనామా చేశారు.

పత్రిక ప్రకటన

ST. ANN'S GIRLS AIDED PRIMARY SCHOOL, JAGANNAIKPUR, KAKINADA (క్రిష్టియన్ మైనారిటీ)

ఖాళీగా వున్న ఎయిడెడ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం మెమో నెం. Hon'ble Court Orders in CC NO. 2632 OF 2024 IN WP NO. 5003 OF 2024 filed by, ST. ANN'S GIRLS AIDED PRIMARY SCHOOL, JAGANNAIKPUR, KAKINADA. Memo. No. ESE 02-17021/13/2024 PS-1 CSE dated 06-09-2024 of the CSE, Mangalagiri, Guntur District. Proc. Rc No.1213/B2/2024 Dated 12.09.2024 of District Educational Officer, Kakinada ద్వారా అనుమతి ఇచ్చినది.

ఈ నేపథ్యంలో ఈ పాఠశాలలో ఖాళీగా వున్న ఈ క్రింది తెలిపిన ఎయిడెడ్ టీచర్ పోస్టుల భర్తీకి పూర్తి అర్హులైన క్రిష్టియన్ మైనారిటీ అభ్యర్థుల నుండి 3 సం.ల తాత్కాలిక కాంట్రాక్ట్ పద్ధతిపై పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానించడమైనది. దరఖాస్తుదారులు పూర్తి బయోడేటా తో పాటు వారి విద్యార్హతల సర్టిఫికెట్లను జతచేయవలెను అసంపూర్తిగా ఉన్న దరఖాస్తులను తిరస్కరించబడును సదర నియామకపుప్రక్రియ వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారం మేనేజ్మెంట్ కలవు

మైనారిటీ పాఠశాలకు సంబంధించిన పోస్టునందు కేవలం క్రిష్టియన్‌మైనారిటీ అర్హత కలిగిన అభ్యర్థులు మాత్రమే పరిగణించబడుతారు. ఎంపిక ప్రక్రియ TET cum TRT పద్ధతిలో నిర్వహించబడును

S.No.	Name of the Post	Number of Posts to be filled	Roaster Points	Qualifications
1	SGT	7	Not applicable for Christian Minority Institutions	D.Ed. and TET

వయోపరిమితి ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారమే. అభ్యర్థులు అన్ని ధృవీకరణ పత్రాలు (అకడమిక్ & ప్రొఫెషనల్స్) ఫోటో కాపీతో ది.04-10-2024 నుండి 24-10-2024 తేదీ లోపు స్కూల్ కరస్పాండెంట్ గారికి వ్యక్తిగతంగా గాని, పోస్టు ద్వారా గాని, దరఖాస్తుదారులు లేదా online **https//cse.ap.gov.in/aidedrecruitment notification** ద్వారా దరఖాస్తు చేసుకొనవలెను. దరఖాస్తుదారులందరికి ఏకీకృత జాబితాను ప్రచురణ తేదీ నాడు డి.ఇ.ఓ పోర్టల్లో మరియు పాఠశాలలో ప్రచురింపబడును. పరీక్ష విధానము ఆన్లైన్లో కాని, ఆఫ్లైన్లో కానీ వుండును. అర్హత కలిగిన అభ్యర్థుల జాబితాను ప్రచురణ తేదీని తెలియ జేయబడును. పరీక్ష తేదీని ప్రకటించబడును.

చిరునామా : MANAGER, Educational Society of the sisters St Joseph Annecy (India)
ST. ANN'S GIRLS AIDED PRIMARY SCHOOL, JAGANNAIKPUR, KAKINADA Kakinada District..

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P. 103/2023

Between:
కామాడి సత్యనారాయణ ...పిటిషనర్
మరియు
యార్లగడ్డ నరశింహమూర్తి మరియు వగైరాలు ...రెస్పాండెంట్స్

R-2: మేడపాటి శ్రీనివాసరెడ్డి, S/o. రామిరెడ్డి, D.No. 1-73, పట్టాబి వీధి, రావులపాలెం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబరు కేసులో మీ హాజరు నిమిత్తం ది. **18-10-2024**వ తేదీన శ్రీ కోర్టు వారు వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలెను.

వాయిదా : 18-10-2024

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నందెపు చిన వెంకటేశ్వరరావు
కుంచే శ్రీనివాసరావు
అడ్వకేట్స్, అమలాపురం
సెల్: 9885464893

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 941/2023

Between:
Nadipalli Subbarao ***...Plaintiff***
AND
Smt. Velugula Manga Tayaru, W/o. late Arjuna Rao, Hindu, aged 50 years, House wife, R/o. D.No. 35-5-15, Ganuga Street, Danavaipeta, Rajamahendravaram, East Godavari District. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.ఎల్.నాగేశ్వరరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
28-9-2024 సెల్:8985016133

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 375/2023 in
O.S. No. 941/2023

Between:
Nadipalli Subbarao ***...Petitioner/ Plaintiff***
AND
Smt. Velugula Manga Tayaru, W/o. late Arjuna Rao, Hindu, aged 50 years, House wife, R/o. D.No. 35-5-15, Ganuga Street, Danavaipeta, Rajamahendravaram, East Godavari District. ***...Respondent/ Defendant***

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంటు/ ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 21-10-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

పి.ఎల్.నాగేశ్వరరావు
రాజమండ్రి అడ్వకేట్, రాజమండ్రి
28-9-2024 సెల్:8985016133

In The Court of the Senior Civil Judge : Gudur
H.M.O.P.No. 282 / 2022

Akula Raja Sekhar - Petitioner
Vs
Akula Sathyavathi - Respondent

Notice to Respondent

Akula Sathyavathi,
W/o **Akula Raja Sekhar,**
D/o Late Addela Kameswara Rao,
R/o Lingamparthi Village, Yelaswaram Mandal, East Godvari District-533429.

పై నెంబరు కేసులో పిటిషనరు మీమీద పై వారికోర్టులో విడాకులు కోరుచూ **H.M.O.P. 282/2022** పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే23-10-2024**దిన వాయిదా ఉన్నది. ఆరోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పైతెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎ.వి.రాఘవరెడ్డి, బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, గూడూరు.
సెల్: **94404 21733**